# సంపూర్ణమైన ప్రభురాత్రి భోజనం ఎందుకు?
## WHY CLOSE COMMUNION?

లూథరన్ సంఘకూడిక యందు " సంపూర్ణమైన ప్రభురాత్రి భోజనం"ను ఎల్లప్పుడు అనుసరించుచున్నాము. ఇక్కడ ప్రభుని బల్ల యందు "ప్రతి ఒక్కరూ" పాల్గొనవచ్చుననే రీతిలో జరుపబడదు. అప్పుడప్పుడూ ఆరాధనకు వచ్చువారికి ఈ విషయము అర్థము కాదు. ఒక్కొక్కసారి వారిని మినహాయించినట్లుగా లేక వెలివేసినట్లుగా లేక అవమానపరచినట్లుగా వారు భావించుదురు. ఎందుకంటే, మేము మీ ఉద్దేశ్యములతో సంబంధము కల్గియున్నాము మరియు మమ్మల్ని అర్థం చేసుకొనవలెనని కోరుచున్నాము. కనుక మా ప్రభురాత్రి భోజనం యొక్క ఆచరణ ఎందుకు "సంపూర్ణం అనుచున్నామో గ్రహించుటకు దయచేసి చదవండి.

I. ఇది "సంపూర్ణం" ఎందుకంటే ఏసు యొక్కఉపదేశము ప్రభురాత్రి భోజనం యొక్క ఆచరణను గూర్చి వివిధ ప్రజలు వివిధ రకాలైన ఉద్దేశ్యములు కలిగి ఉంటున్నారు. కొంతమంది ప్రజలు దానిని (క్రీస్తు మరణము యొక్క) జ్ఞాపకార్థముగా చేయు భోజనం తప్ప మీరేమి కాదని తలంచుచున్నారు. రొట్టె యరియు ద్రాక్షారసములను వారు కేవలం క్రీస్తుయొక్క శ్రమ, మరణములకు గుర్తులుగా చూచుచున్నారు. మన ప్రభువు ప్రభురాత్రి భోజనంను మొదటిసారిగా తన శిష్యులకు ఇచ్చెను. వారు దేనినయితే పుచ్చుకొనుచున్నారో దాని గూర్చియే ప్రభువు ఖచ్చితముగా చెప్పియున్నాడు. "వారు భోజనం చేయుచుండగా, ఆయన యొక రొట్టెను పట్టుకుని, ఆశీర్వదించి, విరిచి, వారికిచ్చి - మీరు తీసుకొనండి. ఇది నా శరీరమనెను. పిమ్మట ఆయన గిన్నె పట్టుకుని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి దానిని వారికిచ్చెను. వారందరూ దానిలోనిది త్రాగిరి. అప్పుడాయన - ఇది నిబంధన విషయమై అనేకుల కొరకు చిందింపబడుచున్న నారక్తము "మార్కు 14:22-24".

ప్రభురాత్రి భోజనంనందు రొట్టె, ద్రాక్షరసమును తీసుకొనునప్పుడు మేము క్రీస్తు యొక్క నిజమైన శరీరమును, రక్తమును తీసుకొనుచున్నామని మేము నమ్ముదుము. రొట్టె, ద్రాక్షరసములలో ఏవిధమైన భౌతిక మార్పు కలుగదు. క్రీస్తు యొక్క రక్తము, శరీరము ఆశ్చర్యకరముగ మనకు అర్థం కాని రీతిలో మనకు అనుగ్రహింపబడియున్నది. క్రీస్తు రక్తము, శరీరములో పాలుపంపులు పొందుట వలన పాప క్షమాపణ యొక్క ఖచ్చితత్వమును మరి అధికముగా పొందగల్గుచున్నాము. ఇది క్రీస్తుయొక్క శరీరము మరియు రక్తము "నా" కొరకు అర్పించబడియున్నవి అను విశ్వాసమును మరింత బలపర్చుచున్నవి. ఎందుకంటే ఇది కేవలం రొట్టె, ద్రాక్ష రసములకన్న ఉన్నతమైనది. దేవుని ఆజ్ఞ మరియు ఉపదేశముల ప్రకారం దీనిని చేయవలెనని కోరుచున్నాము. ఇది ప్రభురాత్రి బోజనం. దీనిని మనకిష్టమైన రీతిలో చేయుటకు వీలులేదు.

భూమిమీద జీవించిన కాలంలో ఏసు ప్రతి ఒక్కరికి ఆయన వాక్యమును భోధించెను. ఆయన తన శిష్యులకు అధికారమిచ్చినపుడు వారికి " మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించండి." మార్కు 16:15 మరియు "సమస్త జనులను శిష్యులుగా చేయండి." మత్త 28:19 అని ఆజ్ఞాపించెను. కాని ఆయన ప్రభురాత్రి భోజన క్రమమును ప్రారంభించినపుడు తన శిష్యులను మాత్రమే పిలచినాడు. కాని జనులందరినీ పిలువలేదు. మా పరిచర్యలో మేమే ఏ వ్యక్తికైననూ అతడు క్రీస్తుకు నిజమైన శిష్యుడా, కాడా అని తీర్పు తీర్చుటకు ప్రయత్నించుటకును ఎన్నడును అంగీకరించలేదు. అయిననూ మనకు ఒక వ్యక్తి హృదయమును చదవగల్గిన మార్గము లేదు గదా! ప్రజలు నమ్మినదానిని చెప్పుటను బట్టి మనం నడువవలసిన వారమై యున్నాము. ప్రభురాత్రి భోజనంను గూర్చి ఏసుక్రీస్తును గూర్చి జాగ్రత్తపడుట ఎంతో ముఖ్యమని మేము భావిస్తున్నాము. అది అప్పటికప్పుడు జరిగిపోయే విషయం కాదు, క్రీస్తు యొక్క నిజ శరీరము మరియు రక్తముతో కూడిన బాధ్యతగల విషయము.

II. 'సంపూర్ణం ఎందుకంటే మనం ఇతరులెవరికీ హాని చేయువారముకాము.

మన ఆశీర్వాదమునకు ఆశ్చర్యకరమైన, ఆధారమైన క్రీస్తు యొక్క శరీరము మరియు రక్తము ఎవరికైననూ హాని కరమైనదా? విచారకరమైన సమాధానం ఏమిటంటే "అవును" పరిశుద్ధ గ్రంథం నుండి చూద్దాం. "కాబట్టి ఎవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధి యగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను. అలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. "I కొరింది 11:27-29."

కొంచెం జాగ్రత్త, ఆసక్తి కల్గియుండి ప్రభురాత్రి భోజనంలో పాల్గొను ప్రతివ్యక్తితగిన రీతిలో సిద్ధపడియుండుటవలన మన నిబంధనలను నెరవేర్చగలమను భారమును కల్గియుందుము. ఎవరికైనను సరియైన నిర్దేశత దీనిని గూర్చి లేనియెడల ఏసు నామములో "పుచ్చుకొనుము, తినుము" అనునది చాలా బాధ్యతారహితముగానుండును. మన అజాగ్రత్తవలన ఎవరూ తీర్పునకు గురియగుట మాకోరిక కాదు. మరియు మామూలు రొట్టె, ద్రాక్షరసమునకు మధ్య ఉన్న తేడాను గ్రహించలేకపోయినట్లయితే నిజముగా గొప్ప ప్రమాదమున్నది. ప్రభురాత్రి భోజనం అనునది చాలా శక్తివంతమైన, నమ్మదగిన, అద్భుతమైన మేలును కలుగజేయగల ఔషధం వంటిది. కాని దాన్ని అక్రమముగా చేయువారికి హానిచేయగల శక్తి కూడా దానిలో ఉన్నది. అదేవిధముగా ప్రభువు ఎవరెవరికి ఏ ఔషధం ఎంత మోతాదులో అవసరమో ఆవిధంగా మనకు పంచును.

III. "సంపూర్ణం " ఎందుకంటే విశ్వాసం నందు నిజమైన ఐక్యతను మనం కల్గి ఉంటాం.

ఈ ప్రశ్నను "క్రైస్తవులమని చెప్పుకొనువారినందరినీ ప్రభురాత్రి భోజనం నందు మేము ఎందుకు అనుమతించము?" అని అడగవచ్చు. జవాబు ఏమిటంటే "ఎవరైతే క్రీస్తు బల్ల యొద్దకు వస్తారో, వారందరూ ఒకే విశ్వాసమును కలిగియుందురు. దేవుని వాక్యభాగాలన్నింటిలో - వారు ఐక్యపరచబడియుందురని లేఖనములు వివరించుచున్నవి. "సహోదరులారా, మీరందరూ ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక ఏకమనస్సుతోను , ఏకతాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన ఏసుక్రీస్తు పేరిట మిమ్మును వేడుకొనుచున్నాము." I కొరింథి 1:10. క్రీస్తుబల్లయొద్ద కూడునప్పుడు ప్రజలందరు ఒకే విశ్వాస ప్రకటనను చేయుచున్నారు. చాలా సంఘములలో ఈ ప్రకటన కొన్ని మామూలు క్రైస్తవ సిద్ధాంతముల మీద ఆధారపడియున్నది. కాని లూథరన్ సంఘ కూడికయందు మా ఒప్పుదల పరిశుద్ధ గ్రంథమునందలి అన్ని బోధలకు సంబంధించినదై యున్నది. ఒక వ్యక్తి ఇట్టి మతవిశ్వాసమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు ముందు అతడు నమ్మికను గూర్చి తెల్సినవాడై యుండవలెను.

అనేకమందికి ఇది గర్వముగాను తీర్పుతో కూడినదిగాను అన్పించవచ్చును. "వీరి సంఘమునకే సత్యమును గూర్చి ప్రత్యేకమైన స్వంత చట్టమున్నట్లు" కొందరు అనుకొనవచ్చు. ఈ ప్రపంచములో మేము మాత్రమే రక్షించబడుదుమని మేం అనుకొనడం లేదు.ఇతరులెవరికన్నా మేము మాత్రమే జ్ఞానులమని లేక పరిశుద్ధులమని అనుకొనుట లేదు. ప్రభురాత్రి భోజనంలో పాలు పొందుటకు మేం మాత్రమే అర్హులమని మేం అనుకొనుటలేదు. నిజానికి ఏ ఒక్కరూ అర్హులు కారు. దేవుని యెదట మనమందరం పాపులమై యున్నాము. పరిశుద్ధ గ్రంథం ఏమి ప్రకటించుచున్నదో, దేవుని లేఖనభాగములు ఏమి వివరించుచున్నదో మేము దానిని గట్టిగా విశ్వసించుచున్నాము. పరిశుద్ధగ్రంథము ఏమి బోధించుచున్నదో, అది స్పష్టమై యున్నదనియు, అందులోని బోధనలన్నియు ముఖ్యమైనవనియు మేము నమ్ముచున్నాము. చివరిగా, విశ్వాస ఐక్యత (లేక ఐక్యవిశ్వాస్యత) వంటి దేవుని వాక్యమునకు సంబంధించిన క్రీస్తు బల్లయొద్ద నిజమైన ఏకత్వము మనం కల్గియుండవలెనని మేము నమ్ముచున్నాము. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు సంపూర్ణంగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకు, ఖండిచుటకు, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది. II తిమోతి 3:16-17.

అతిథులను (అనగా వేరు ఒప్పుదలమీద ఆధారితులైనవారిని) మాతోపాటు క్రీస్తుబల్లలో పాలు పొందుటకు మేం ఆహ్వానించకపోవడంవలన చాలా ఇబ్బంది పడుచున్నాము. అనుకొనని రీతిలో మేం వారిని "మా స్థాయికి తగనివారిగా " వారిని చేసినట్లు వారు అభిప్రాయపడుదురు. మేము ఈ విధమైన సందేశం ఇవ్వాలని అనుకొనుట లేదు. ఎవరైతే మా విశ్వాసంలో పాలుపొందుచున్నారో, వారు క్రీస్తు బల్లయొక్క పరిశుద్ధతలో పాలు పొందవలెనని మేము ఆశపడుచున్నాము. ఒకసారి మా అతిధులు ఈ కారణమును గ్రహించినట్లైతే ప్రభురాత్రి భోజనంలో పాలు పొందుటలోని మా నమ్మికను, మా ఆచరణను గూర్చి వారు పూర్తిగా తెలిసికొనుటకు ఆశపడుదురని మేము ఎరిగియున్నాము. ప్రభురాత్రి భోజనంను ఆచరించుటకు సిద్ధపడుటకు ప్రోత్సాహకరమైన విషయములను మేము వివరించుచున్నాము. ఆలస్యం జరిగియుండవచ్చును కాని ఇది నిరాకరించుట కాదు.

"యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలం పొందుదురు.
వారి పక్షి రాజులవలె రెక్కలు చూపి పైకి ఎగురుదురు.
అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడచిపోవుదురు."
యెషయా 40:31